


ఆదివారం 14 జూన్ 2026 పేజీలు : 16

## 335 మంది కారుణ్య ఉద్యోగ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత



## నీ ప్రతిభకు నా సెల్యూట్

శారీరక వైకల్యం అడ్డుగోడలను దాటి, పట్టుదలతో అసా ధారణ విజయాలను అందు కుంటున్న వెంకటరమణ ఎం దరికో ఆదర్శప్రాయుడని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. పు ట్టుకతోనే ఎముకల బలహీనత వ్యాధితో బాధపడుతూ కనీసం కాలు కదపలేని స్థితిలో ఉన్నప్పటికీ, తన ప్రతిభ తో సొంతంగా ఆర్థిక స్థిరత్వా న్ని సాధించిన వెంకటరమణ సంకల్పం గొప్పదని ప్రశంసించారు.



## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బూత్ లెవలఏజెంట్స్ కీలక పాత్ర పోషించాలని





## కార్మిక సంక్షేమంలో రాజీపడేది లేదు



ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటాం... కాపాడుకుంటాం

సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి రాష్ట్ర ఉప

## పార్డి (బి ) లో విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**అదిలాబాద్ టౌన్,జూన్ 13 ( ప్రజా జ్యోతి )**సాత్నాల మండలం పార్డి (బి ) గ్రామం రైతు పోతురాజు వెంకట్ యొక్క ఆవు శనివారం మధ్యాహ్నం పంట పొలాలలో మేతకు వెళ్లి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. రైతు మాట్లాడుతూ ఈ ఆవు యొక్క విలువ దాదాపు 25 వేల నుండి 30000 ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ , విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.

## గీత కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

**మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**

**గౌడ జన హక్కుల పోరాట సమితి డిమాండ్**

**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి** గీత వృత్తిలో ప్రాణాలను పణంగా పెట్టి చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులు వరుస ప్రమాదాల్లో మృత్యువాత పడుతుండటం బాధాకరమని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి అంజనేయులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం గోలేటిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కరీంనగర్ జిల్లా రేకుర్తికి చెందిన కొత్తపల్లి వెంకటేష్ గౌడ్ తాటి చెట్టు దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందడం గీత కార్మికుల దయనీయ పరిస్థితికి నిదర్శనమన్నారు. వెంకటేష్ కుటుంబానికి సానుభూతి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గీత కార్మికుల ప్రమాద మరణాల ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిందని, రెండున్నరేళ్లు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. సేఫ్టీ మోకులు, ఆధునిక భద్రతా పరికరాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో లైసెన్సుల పునరుద్ధరణ, ప్రమాద బీమా హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

మృతుడు వెంకటేష్ గౌడ్ కుటుంబానికి వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలి.

గీత కార్మికులందరికీ ప్రమాద బీమా అమలు చేయాలి.

ఆధునిక సేఫ్టీ మోకులు, భద్రతా పరికరాలు ఉచితంగా ఇవ్వాలి.

గాయపడిన వారికి పూర్తి ఉచిత వైద్యం అందించాలి.

ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి.

ఏజెన్సీ ప్రాంతాల్లో లైసెన్సులు పునరుద్ధరించాలి.

కల్లుగీత కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలి.

“గీత కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వాలి. హామీలు ఇచ్చి మర్చిపోవడం కాదు, వెంటనే అమలు చేయాలి. హక్కులు సాధించేవరకు మోకు దెబ్బ పోరాటం ఆగదు. గౌడ జాతి ఐక్యతే మన బలం” అని అంజనేయులు గౌడ్ పేర్కొన్నారు



## మైనార్టీ తీరని బాల,బాలికల వాహనాలా నడపడంపై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**అదుపులోకి 5 వాహనాలు**

**ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో ఐదుగురు మైనార్టీ తీరని బాలబాలికలు వాహనాలు నడపడంపై ఎస్సై రాహుల్ గైక్వాడ్ ప్రత్యేకతనిఖీల్లో భాగంగా పట్టుకొని తల్లి దండ్రులలఅబ పోలీస్ స్టేషన్ పిలిపించి శనివారం సాయంత్రం అవగాహన కల్పించారు వయస్సు మీరని బాలబాలికలకు అతి ప్రేమతో వాహనాలు నడపమనడం నేరమని అలాగే జరగరాని రోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబం నష్టపోతుందని ఎస్సై అన్నారు రోడ్డుపై నడిపే విధి విధానాలు తెలియని తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్లే తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించాలని, పిల్లలు డ్రైవింగ్ పెద్దల అతి ప్రేమ వల్లే జరుగుతుంది కనుక దీనికి వాళ్లే బాధ్యులు అవుతారని అవుతారని, తెలిసి తెలియని పిల్లలకు స్కూటీ, బైకులు ఇవ్వరాదని హెచ్చరించారు ఇలా చేసినట్లయితే చర్య రిత్యా చర్యలు పేరెంట్స్ పై తప్పవని ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు

## స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**-రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

**-దండేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ**



**దండేపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి):** పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా సూచించారు. శనివారం మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రిసెప్షన్, ఐటీ విభాగం, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ నిర్వహణ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను ఎస్ఐ రాజవర్ధన్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్టేషన్లలో '5ఎ' విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. క్రైమ్ వాహనాలు, కేసు ప్రాపర్టీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

## నిర్మల్ పట్టణంలో ఎల్వీ ప్రసాద్

**కంటి దావఖాన జిల్లా ఇంచార్జిమంత్రి జూపల్లి తో కలిసి ప్రారంభించిన డిసిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్**




**ఖానాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)**నిర్మల్ జిల్లాపట్టణ కేంద్రంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీహరి రావు తల్లిదండ్రులు కూచాడి సత్తెమ్మ ప్రకాష్ రావు కంటి పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం పట్టణంలోని మారమ్మ ఆలయ ప్రాంగణం వద్ద ప్రారంభించారు జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. కంటి వైద్యానికి సంబంధించిన పరీక్షలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమం లో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నాయకులు ఎంబటి రాజేశ్వర్ అప్పల గణేష్ చక్రవర్తి తో పాటు పలువురు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు

## విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**పాత ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్**

**16న కాగజ్‌నగర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ జయప్రదం చేయాలి**



**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత విధానంలో కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు.శనివారం రెబ్బెన మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, కొత్త చట్టంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు తగ్గి కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజుకు కనీసం రూ.600 కూలి చెల్లించాలని, కేంద్రం 90 శాతం నిధులను నేరుగా విడుదల చేయాలని కోరారు. రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసే విధానం రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పనిస్థలాల్లో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 16న కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా ప్రథమ మహాసభలు జరుగుతాయని, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పురుషోత్తం, బొర్కుట్ రాజేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులు సంప్రదాయాలను కాపాడాలి





## రాష్ట్ర కార్యదర్శి అంజయ్య నాయక్

**ఖానాపూర్ జూన్ 13( ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా 3 వ తెలంగాణ గిరిజన సమాఖ్య మహాసభలు ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబి మండలం, నాగపుర్ గిరిజన గ్రామంలో శనివారం ఉద యం కామ్రేడ్ భూమన్న అధ్యక్షతన జరిగింది. మహాసభలకు కామ్రేడ్ అంజయ్య నాయక్, రాష్ట ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథి పాల్గొన్నారు కామ్రేడ్ ఎస్ విలాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ భూక్యా రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ ఎస్ యన్ రెడ్డి, కామ్రేడ్ కోట్ల నారాయణ, కామ్రేడ్ అనసూర్య, ఉప సర్పంచ్, భీమేష్ గిరిజనులు వివిధ మండలాల నుండి హాజరైనారు కామ్రేడ్ అంజయ్య నాయక్ఈ సందర్బంగా మాట్లాడుతూ గిరిజన సంప్ర దాయం కాపాడబడాలలి, గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆశ, అంగన్వాడీ లను నియమించాలని డిమాండ్ చేశారు గిరిజనులకు కమ్యూనిటీ సెంటర్ప్రత్యేకంగా నియమించాలని అన్నారు. మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జులై 5 న ఐ టి డి ఎ కార్యాలయం ముందు సమస్యల సాధనకై ధర్నా నిర్వహించాలని సభలో తీర్మానం చేసారు

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బూత్ లెవలఏజెంట్స్ కీలక పాత్ర పోషించాలని





## బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్

**ఖానాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలం కొండూకూరు గ్రామంలోని ఎస్ కె ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు ఎన్నికల సంఘం చేపట్టనున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బి ఎల్ ఎ 2 లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలోని ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని అన్నారు.అలాగే ఓటరు జాబితాల్లో ఉన్న నకిలీ ఓట్లు, ద్వంద్వ నమోదులు, మరణించిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో బి ఎల్ ఎ -2లు కీలక బాధ్యత వహించాలని రితీష్ రాథోడ్ తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఉండాలంటే సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ తరఫున నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్లు లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్,, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉపాధ్యక్షులు నారి వినోదకుమార్, భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి, ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్ 2ఇతర ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకం బహుకరణ

**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి** మంచిర్యాల జిల్లా గూడెం గుట్టలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనుల పరిశీలన కోసం శనివారం పర్యటించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆసిఫాబాద్ పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని డిప్యూటీ సీఎంకు అందజేశారు.అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వ సూత్రాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని జాడి వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యానికి దోహదపడే మహనీయుల భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి



నిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హరీష్ రావు అబద్ధాల రాజకీయాలు మానుకోవాలి

**మాజీ మంత్రి పై డిప్యూటీ భట్టి విక్రమార్క సీఎం తీవ్ర విమర్శలు**

**సింగరేణిని కాపాడేందుకు కృతనిశ్చయంతో ముందుకు వెళ్తున్నాం**



**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):**హరీష్ రావు గతంలో మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి రోజుకో శాఖపై విమర్శలు చేస్తూ అక్కసు వెళ్లగక్కుతున్నారని , తరచూ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ప్రజలు ఆయనను "అబద్ధాల రావు"గా భావించే పరిస్థితి వచ్చిందని, సింగరేణిని కాపాడేందుకు కృతనిశ్చయంతో ముందుకు వెళ్తున్నా మని మాజీ మంత్రి పై డిప్యూటీ భట్టి విక్రమార్క సీఎం తీవ్ర విమర్శలు చేశారు . సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సింగరేణి కారుణ్య నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి టి. హరీష్ రావుపై భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నాయకులు గతంలో సింగరేణి వనరులను దోచుకున్నారని ఆరోపించిన ఆయన, ఇప్పుడు అదే నాయకులు సింగరేణిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ అనుచరులకు కోల్ బ్లాకులు దక్కేలా గతంలో ఎవరు వ్యవహరించారో అన్ని వివరాలు చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. సింగరేణి సంస్థను బలహీనపరిచే కుట్రలను ప్రజా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా అనేక మంది సింగరేణి కార్మికులను కలిశానని, వారి సమస్యలు, గుండె చప్పుళ్లు విన్నానని తెలిపారు. దోపిడీదారులు, పెత్తందారుల చేతుల్లో సింగరేణి పడకుండా కాపాడుతామని అప్పట్లో ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రానికి గుదిబండగా మారాయని, ప్రస్తుతం నెలకు సుమారు రూ.7 వేల కోట్ల మేర అప్పుల చెల్లింపులు చేయాల్సి వస్తోందని తెలిపారు. అయినప్పటికీ సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు .సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంస్థ పరిరక్షణ విషయంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, ఎం పి గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బుద్ధ ప్రసాద్ జ్యోతి, డైరెక్టర్లు గౌతం పొట్రు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్ రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అమలు చేస్తున్నాం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ప థకాలను పారదర్శకంగా ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి గ్రామానికి అందేలా కృషి చేయడం జరుగుతుందని ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశమం దిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చ ర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతు లు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో సంక్షేమ పథ కాల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చై ర్మన్ మల్లెపూల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శనగ రైతులకు రూ. 69.06 కోట్ల చెల్లింపులు పూర్తి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)**జిల్లాలో యాసంగి సీజన్ 20 25-26 కు గాను మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు శనగ పంటను విక్రయించిన రైతుల కు నిధుల చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, జిల్లా వ్యవసాయ శాఖ నివేదికను అనుసరించి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మొత్తం 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శనగల సేకరణ చేపట్టామన్నారు. జిల్లాలోని 5,813 మంది రైతుల నుండి క్వింటాళ్‌కు రూ. 5,875/- మద్దతు ధర చొప్పున, మొత్తం 1.18 లక్షల క్వింటాళ్ల శనగలను కొనుగోలు చేశామ ని, వీటి మొత్తం విలువ రూ. 69.33 కోట్లు అని ఆయన వివరించారు. ఈ కొనుగోళ్లకు సంబంధించి నిధులను విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంద ని, ఇందులో భాగంగా మొదటి విడత కింద రూ. 64.12 కో ట్లను మార్క్ ఫెడ్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా కా ర్యాలయానికి విడుదల చేయగా, ఆ మొత్తాన్ని ఆర్. టి. జి. ఎస్, నెఫ్ట్ ద్వారా నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి విడుదల కావాల్సిన మిగిలిన బకాయిల్లో రూ. 5. 19 కోట్లు నిన్న (12.06.2026 న) మార్క్ ఫెడ్ ప్రధాన కార్యా లయం నుండి జిల్లా కార్యాల యానికి చేరాయని, ఈ నిధు లను ఈరోజు (13.06.2026 న) రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి ఇంకా రావాల్సిన మిగిలిన రూ. 2.67 లక్షల స్వల్ప బకాయిలు సైతం త్వరలోనే విడు దలవుతాయని, అవి అందిన వెంటనే లబ్ధి దారులైన రైతుల కు చెల్లింపులు జరుపుతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని శనగ రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొ న్నారు.

## పురుషోత్తమ మాసం సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):**పురుషోత్తమ మాసం సందర్భంగా శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ మహిళా వేదిక సభ్యులు శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వేదిక సభ్యులు స్వామివారికి అర్చన నిర్వహించడంతో పాటు విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీ లలితా స్తోత్ర పారాయణం చేశారు. అనంతరం 33 రకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచి వెంకటరమణాచార్య, రాష్ట్ర కార్యదర్శి కొదమగుళ్ల సత్యనారాయణాచార్య, అర్చకులు రామకృష్ణ ఆచార్య, కార్యదర్శి మంజుల, కార్యవర్గ సభ్యుడు సందీప్ ఆచార్యతో పాటు మంచిర్యాల జిల్లా మహిళా వేదిక సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, పురుషోత్తమ మాసంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి భక్తునికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగిస్తామని తెలిపారు .

## హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోపాల్ నగర్ గ్రామ పంచాయతీకి 50వేల విలువ చేసే 8 సీసీ కెమెరాలు విరాడం



**తాండూర్ జూన్ 13** ప్రజాజ్యోతి హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంబాల గాయత్రి జన్మదిన సందర్భంగా తాండూర్ మండల్ గోపాల్ నగర్ గ్రామ పంచాయతీకి 8 సీసీ కెమెరాలు (రూ.50వేల విలువ చేసే) డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కంబాల నరసయ్య మరియు గ్రామ సర్పంచ్ గాట్ల నరసయ్య ఉప సర్పంచ్ సునీత రామ్మోహన్ వార్డ్ మెంబర్ కంబాల బాలయ్య . కంబాల తిరుపతి. గాజుల రమేష్ కంబాల శంకర్ ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారాన్ని తగ్గించేది ఎవరు?

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల భారం తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియంత్రణ లేకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతున్నాయని ఆరోపించారు. దీంతో సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం భారీ ఆర్థిక భారం మోయాల్సి వస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల కష్టార్జిత సంపాదనతో ప్రైవేట్ విద్యాసంస్థలు ఆటలాడుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఫీజుల పెంపును నియంత్రిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా పాఠశాల యాజమాన్యాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, తల్లిదండ్రులకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ సమస్యను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి

రూ.46 లక్షలతో నూతన భవనం ప్రారంభం

బజార్‌హత్నూర్ రూ.39 లక్షల గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)**జ్ఞాన సముపార్జన లో గ్రంథాలయాల పాత్ర కీలకమని, విద్యార్థులు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శనివారం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మొదటి అంతస్తుభవనాన్ని మంత్రి ప్రారంభిం చారు. బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో రూ.39 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన నిర్మా ణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రంథాలయ భవనంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు, గ్రంథాల య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అను ష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ అధి కారులు, ప్రజాప్రతినిధులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ



**మామడ జూన్ 14 (ప్రజా జ్యోతి)**మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో గల శ్రీ గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ గా నూతన కమిటీ సభ్యులు శనివారం ఆలయంలోని వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలను స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా ఎర్రోళ్ల రాజేశ్వర్, క్యాషియర్ బెజ్జంకి కిషన్, సభ్యులు నారాయణ, అశోక్ తో పాటు మిగతా ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చిక్యాల హరీష్ కుమార్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ చిట్యల రాజారెడ్డి, కంకర్ల శ్రీనివాస్, నిమ్మతోట గంగారెడ్డి, ఎలిగేటి వంశీ కృష్ణ నేతతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు ఉన్నారు.

# నీ ప్రతిభకు నా సెల్యూట్



అసాధ్యుడికి మంత్రి జూపల్లి అభినందనలు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)**శారీరక వైకల్యం అడ్డుగోడలను దాటి, పట్టుదలతో అసా ధారణ విజయాలను అందు కుంటున్న వెంకటరమణ ఎం దరికో ఆదర్శప్రాయుడని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. పు ట్టుకతోనే ఎముకల బలహీనత వ్యాధితో బాధపడుతూ కనీసం కాలు కదపలేని స్థితిలో ఉన్నప్పటికీ, తన ప్రతిభ తో సొంతంగా ఆర్థిక స్థిరత్వా న్ని సాధించిన వెంకటరమణ సంకల్పం గొప్పదని ప్రశంసించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని కైలాసనగర్‌లో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు సురేఖ, సంతోష్ కుమార్ దంపతుల కు మారుడు వెంకటరమణ ఇం టికి మంత్రి జూపల్లి వెళ్లారు. ఆయనతో పాటు జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఉన్నారు. ఈ సంద ర్భంగా వెంకటరమణను స న్మానించి, ఆయన సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

**పట్టుదలే పెట్టుబడిగా**

తన విజయ ప్రస్థానాన్ని వెంక టరమణ మంత్రికి వివరించారు. తల్లిదండ్రుల అండదండ లతో పాఠశాలకు వెళ్లడం, ఆ తర్వాత నానమ్మ సాయంతో అక్షరాలు నేర్చుకుని ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి పూర్తి చేసినట్లు తెలిపారు. కేవలం ఒక చేత్తో మొబైల్ ఫోన్ ఆపరేట్ చేస్తూ ఆన్‌లైన్‌లో 'డి జిటల్ మార్కెటింగ్' నేర్చుకు న్నానని, ఇప్పుడు ఒక ఏజెన్సీలో టీమ్ లీడర్‌గా నెలకు రూ. 50 వేలకు పైగా సంపాదిస్తు న్నానని వివరించారు. అంతే కాకుండా, గూగుల్ మీట్ వేది కగా 300 మంది యువతకు డిజిటల్ సేవలపై శిక్షణ ఇస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు చెప్పారు.

**తల్లిదండ్రుల నిబద్ధతకు హ్యాట్సాఫ్**

గడిచిన ఇరవై ఏళ్లుగాకు మారుడికి ఏ లోటూ రాకుండా సాకిన తల్లిదండ్రుల సేవాభావాన్ని మంత్రి జూపల్లి ప్రత్యేకంగా ప్రశంసించారు. వెంకటరమణ ప్రతిభను గుర్తించి మంత్రి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవ్వడం అవసరమా?

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):** కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన అన్ఫిట్ కార్మికుల వారసులకు అందజేసే ఆఫీస్ ఆర్డర్లను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి చేతుల మీదుగా ఇవ్వడం అవసరమా అని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రశ్నించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో కారుణ్య నియామకాల ఆఫీస్ ఆర్డర్లను సంబంధిత ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగంగా అందజేసేవారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తామే ఉద్యోగాలు కల్పించినట్లుగా ప్రచారం చేసుకో వడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేత ఆఫీస్ ఆర్డర్లు అందజేయించ డం శోచనీయమన్నారు. అంతేకాకుండా, ఆఫీస్ ఆర్డర్లను అందరికీ ఒకేసారి ఇవ్వకుండా 2026 మార్చి 23 వరకు ఉన్న కేసులకు మాత్రమే పరిమితం చేయడం సరికాదన్నారు. ఈ విధానంతో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఏడాదికిపైగా కార్మికుల వారసులకు ఇవ్వాల్సిన ఆర్డర్ కాపీలను నిలిపివేసిందని ఆరోపించారు. దీంతో సంబంధిత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఉద్యోగంలో చేరడంలో జాప్యం కారణంగా కార్మికుల పిల్లలకు సర్వీస్ కాల పరంగా కూడా నష్టం జరుగుతోందన్నారు. ఆర్భాట కార్యక్రమాల ద్వారా ఆర్డర్ కాపీలు పంపిణీ చేయడం వల్ల సంస్థకు అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కారుణ్య నియామకాల ఆఫీస్ ఆర్డర్లను సంబంధిత ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల ద్వారానే అందజేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి నిర్ణయాల వల్ల సింగరేణి కార్మికుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, మద్దె ఎల్లయ్య, కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, దాగం మల్లేష్, కొట్టె కిషన్‌రావు, మోత్కూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమంలో రాజీపడేది లేదు

## ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటాం... కాపాడుకుంటాం

## సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కార్మికుల సంక్షేమంలో ఎలాంటి రాజీ ఉండదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సింగరేణి కారుణ్య ఉద్యోగ నియామక అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి అని, దాని పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య రక్షణలో ఎల్లప్పుడూ జాగరూకతతో ఉంటామని అన్నారు. గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ. 70 కోట్లు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 74.40 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు .వైద్యపరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన 335 మంది అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, త్వరలోనే మరింత మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేస్తామని తెలిపారు. సింగరేణి మెడికల్ బోర్డు పారదర్శకంగా కొనసాగుతూ అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేసినట్లు తెలిపారు. 30 వేల మంది ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి బోనస్ అందించినట్లు తెలిపారు. కోల్ బ్లాకుల్లో పటిష్ట నిఘా వ్యవస్థ మధ్య పనులు కొనసాగుతున్నాయని, తెలంగాణ వనరులను కాపాడుతామని అన్నారు.సింగరేణిలో కొనసాగుతున్న మారుపేర్ల సమస్య పరిష్కారానికి అధికారిక కమిటీ ఏర్పాటు చేసి, కమిటీ నివేదిక ఆధారంగా సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ గత పాలనపై మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న విమర్శలపై విమర్శలు సంధించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణ నల్లబంగారం అని, దానిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తామని చెప్పారు. సింగరేణి ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల బీమాతో పాటు ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి రూ. 40 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. సంస్థ లాభాల్లో కార్మికులతో పాటు ఒప్పంద కార్మికులకు కూడా వాటా అందిస్తున్నట్లు తెలిపారు .మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, నియామక పత్రాలు అందుకున్న 335 మందిలో 117 మంది మంచిర్యాల జిల్లాకు చెందినవారు కావడం సంతోషకరమన్నారు. మారుపేరు సమస్య పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు అందించామని, ఖాళీ క్వార్టర్లను వారికి కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు ఆదాయపు పన్నులో వెసులుబాటు కల్పించాలని, శ్రీరాంపూర్ ప్రాంతంలో అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ 1992లో బీఐఎఫ్ఆర్ పరిధిలోకి వెళ్లిన సింగరేణి సంస్థను దివంగత గడ్డం వెంకటస్వామి కాపాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం కార్మికులకు సంస్థ లాభాల్లో వాటా అందించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అల్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి 335 మంది అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్లు గౌతం పొట్రు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్ రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, అధికారుల సంఘం ప్రతినిధి లక్ష్మీపతి గౌడ్, జీఎంలు మునిగంటి శ్రీనివాస్, రాధాకృష్ణ, రమేష్, లలిత్ కుమార్, జీఎం పర్సనల్ కిరణ్ కుమార్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, మేయర్ ధర్ని మధుకర్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## రూ. 1.43 కోట్లతో నిర్మించిన మావల పిహెచ్ సి భవనం ప్రారంభించిన మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)** మావల మండల కేంద్రం బట్టి సావర్గాం గ్రామంలో రూ. 1.43 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని శనివారం ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాధన, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.



## తెలంగాణ న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి సభ్యులకు పదోన్నతులు

**లక్ష్మణ చాంద, జూన్ 13 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల సభ్యుల కు తెలంగాణ న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర కమిటీ 12-06-2026 రోజున రాష్ట్ర అధ్యక్షులు చాపల కిరణ్ కుమార్ ఆమోదం తో రాష్ట్ర సహాయ కార్యదర్శి నియామకాల ఇంచార్జి పుచ్చుల నాగేష్ మండల సభ్యులకు ఇచ్చిన హామీ ప్రకారం ఉన్నత పదవులు అందించుటకు కమిట ఆదేశాల ప్రకారం నిర్మల్ జిల్లా లక్ష్మణ చాంద మండలంలో 8 గురు మండల కమిటీ సభ్యులకు అధికారికంగా పదోన్నతులు కల్పించింది. వారిలో వేముల రాజు, మండల ప్రెసిడెంట్, సోక్కాల బాపయ్య, నిర్మల్ జిల్లా డివిజన్ కార్యవర్గ సభ్యులు గుడ్ల రంజిత్ మండల ప్రధాన కార్యదర్శి ఓస రాజేశ్వర్ లక్ష్మణ చాంద గ్రామ అధ్యక్షులు,పూజారి నడిపి గంగన్న, చింతల చాంద గ్రామ అధ్యక్షులు, అరటి సత్యం నిర్మల్ జిల్లా డివిజన్ కార్యవర్గ సభ్యుడు గుడ్ల రవి మండల సహాయ కార్యదర్శి, అరటి రాజేశ్వర్ మండల కార్యదర్శిగా హోదాలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి ప్రత్యేక బాధ్యతలను కల్పిస్తూ కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చుల నాగేష్ తెలిపారు.

## ప్రపంచంలోనే మోడీ పాలన ఉత్తమం ఎం.పీ జీ గోడం నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)** గడిచిన 12 సంవత్సరాల కాలంలో ప్రపంచంలోనే భార త ప్రధాని నరేంద్ర మోడీ పాల న సర్వత్రా ఉత్తమం అని ఆది లాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. శుక్ర వారం ఆదిలాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానం ద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మోడీ అంటే సుపరి పాలన, అభివృద్ధి సంక్షేమం అని ప్రపంచ దేశాలు అభినం దిస్తున్నాయని, వారి అడుగు జాడల్లో నడుస్తున్నాయని అ న్నారు. తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక అ భివృద్ధి కార్యక్రమాలు నిర్వ హించడం జరిగాయని అన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ము స్తాపురే అశోక్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సుమన్ భాయ్ రాథోడ్, స్టేట్ కాన్సిల్ సభ్యులు తాటి పెల్లి గంగాధర్ (రాజు), పార్లమెంట్ కో కన్వీన ర్ మయూరి చంద్ర, జిల్లా కో శాధికారి గణేష్ పటేల్, ఉపా ధ్యక్షులు రాకేష్ కుమార్, బోం డ్ల వెంకటస్వామి, కౌన్సిలర్లు హనుమాన్లు కృష్ణ యాదవ్, ఆత్రం సాయి కృష్ణ, లాలా మున్నా, గంట జీవన్, శ్రీకాం త్, ప్రేమ్ కోటేకర్, మెస్రం వి లాస్, కళ్ళ సాయి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి రెడ్డి, తిరుమలే ష్, సంతోష్ తదితరులు పా ల్గొన్నారు.

## ఈషా సింగ్‌కు  సత్కారం

**హైదరాబాద్ :** మ్యూనిచ్లో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ 2026లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో స్వర్ణపతకం గెలుపొంది ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రపంచ ఛాంపియన్, షూటర్, అర్జున అవార్డీ ఈషా సింగ్ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం బంజారాహిల్స్ లోని లీలా హోటల్లో జరిగింది. లైఫ్ స్పాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జయేశ్ రంజన్, గౌరవ అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వైస్ ఛైర్పర్సన్, ఎండీ, ఐఎఫ్ఎస్ అధికారిణి సోనీ బాలదేవి, నగరంలోని బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, లైఫ్ స్పాన్ సంస్థ వ్యవస్థాపకుడు డా. నరేంద్ర రామ్ నంబుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈషా సింగ్ ను  సత్కరించారు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**కరీంనగర్ :** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి

**యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి:**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవనం పరిశీలన. కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తి అవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 335 మంది కారుణ్య ఉద్యోగ అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

**సింగరేణిలో మెడికల్ బోర్డు వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతూ అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాము**

**త్వరలోనే మరింత మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తాము**

**: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**





**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కారుణ్య ఉద్యోగ నియామక అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమం శనివారం మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై 335 మంది కారుణ్య ఉద్యోగ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. సింగరేణిలో మెడికల్ బోర్డు వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతూ అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే మరింత మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగుల మారు పేర్ల సమస్య పరిష్కారానికి అధికారిక కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ నివేదిక ఆధారంగా త్వరితగతిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా పాలనలో సింగరేణి పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, రాందాస్ నాయక్, బుద్ధ ప్రసాద్ జ్యోతి, డైరెక్టర్లు గౌతం పొట్రు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్ రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) వెంకన్న జాదవ్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, అధికారుల సంఘం ప్రతినిధి లక్ష్మీపతి గౌడ్, జీఎంలు మునిగంటి శ్రీనివాస్, రాధాకృష్ణ, రమేష్, లలిత్ కుమార్, జీఎం (పర్సనల్) కిరణ్ కుమార్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, మేయర్ ధర్ని మధుకర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13,( ప్రజా జ్యోతి)**ద"ప్రగతి పథం.. సకలజన హి తం.. మన ప్రజా ప్రభుత్వం" అనే నినాదంతో రాష్ట్ర ప్రభు త్వం సంక్షేమ పథకాలను సామాన్య ప్రజల ముంగిటకే తీ సుకువస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో నిర్వహించిన '99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, క్షేత్ర స్థా యిలో ప్రజలకు అందుతున్న సేవలపై వివరించారు. సమా జంలోని ప్రతి అర్హుడైన పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబ డి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పారద ర్శక అమలుతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం, టాస్క్ సర్టి ఫికెట్లను పంపిణీ చేశారు. పం చాయతీ కార్యదర్శులకు మ్యారేజి రిజిస్టర్లను అందజే శారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయ చెక్కులు, మైనార్టీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, అగ్నిమాపక శాఖకు సంబం ధించిన ఎస్ డీ ఆర్ ఎఫ్ ఉప కరణాలను పంపిణీ చేశారు. అలాగే వివిధ అభివృద్ధి పను లకు శంకుస్థాపనలు, శిలాఫల కాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి.నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శాసనసభ్యులు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండా రి అనుషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించి పేషంట్లకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి

గవర్నమెంట్ దవా ఖానాలో పూర్తిస్థాయిలో డాక్టర్ లను నియమిం చాలని డిమాండ్
ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలా సమస్యలు ఉన్నాయి.జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి:
నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లే ఆర్థిక స్తోమత లేకే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు:బిబి
ప్రతి చిన్న సమస్యను కరీంనగర్ మంచిర్యాల్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని పేషంట్ల ఆవేదన:బి
చికిత్స పొందుతున్న బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి పస్తం అంజన్న, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వద్లూరి కిరణ్ ను పరామర్శించి:
జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను కలిసి డాక్టర్లు సిబ్బంది అందిస్తున్న చికిత్స పై అరా:బిబి
ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరికరాలు సిద్ధంగా ఉండేవిధంగా సుప్రిండెంట్ చర్యలు చేపట్టాలి:బిబి
లేనియెడల అన్ని వర్గాల ప్రజలు ప్రజాసంఘాల నాయకులతో కలిసి సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపడతాం:
ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ:

**జూన్ 13,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని ప్రభుత్వ ఆసు పత్రుల్లో పూర్తిస్థాయిలో డాక్టర్ లను నియమించి పరికరాలను అందుబాటు లో ఉంచాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల నారాయణ మాదిగ,జిల్లా నాయకులు తిప్ప నాగరాజు, మాటూరు జయరాజు మాదిగ లతో కలిసిఈరోజు ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సందర్శించి గత నాలుగు రోజులుగా చికిత్స పొందు తున్న బేడ బుడగ జంగల రాష్ట్ర కార్యదర్శి పస్తం అంజన్న, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వద్లూరి కిరణ్ మాదిగ, లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వీరితో పాటు ఆస్పత్రిలో అడ్మిట్ అయి ఉన్న పేషంట్ లను కలిసి డాక్టర్లు,సిబ్బంది స్పందన ఎలా ఉంది.ఏ విధంగా చికిత్స అందిస్తున్నారని ఆరా తిసి ప్రతి ఒక్కరిని విచారించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ పేషెంట్ లకు అనారోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని డాక్టర్లు చెప్పిన విధంగా నడుచుకోవాలని ఏ సమస్యలు ఉన్న డాక్టర్లను అడగాలని సూచించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయ కులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ మాట్లాడుతూ... ఆస్పత్రిలో డాక్టర్ లు సిబ్బంది సమయ పాలన పాటించి పేషెంట్ లకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా సమస్యలు ఉన్నా యని అన్నారు.ఆస్పత్రి లో సరైన పరికరాలు అందుబాటులో లేవని దుయ్యబట్టారు.పేషెంట్ లకు మెడిసిన్ అందకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆస్పత్రి వచ్చే పేషెంట్ల ప్రతి చిన్న సమస్యను మంచిర్యాల్ కరీంనగర్ లకు రిఫెర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి ఉండి ప్రతి సమస్యను ఇతర జిల్లాలకు పంపించ డం సమంజసం కాదని అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్,



జిల్లా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి పై దృష్టి సారించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరికరాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పూర్తిస్థాయి డాక్టర్లను నియమించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు నిరుపేదలు, వేరే జిల్లాల ఆసుపత్రులకు వెళ్లే ఆర్థిక పరిస్థితులు వాళ్లకు లేకే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తా రని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద పేషెంట్లను వేరు జిల్లాల ఆసుపత్రు లకు రెఫర్ చేయకూడదని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో నిరుపేదలు పలు రకాల వ్యాధులతో ఆసుపత్రికి వస్తారని ఆస్పత్రిలో ప్రతీది అందుబాటులో ఉండే విధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సుప్రిండెంట్ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చే ప్రతి ఒక నిరుపేద పేషెంట్కి చికిత్సలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి పేషంట్లకు అందు బాటులో ఉండాలని, అన్ని పరికరాలను ఆస్పత్రిలో ఉంచాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాల ప్రజలు,ప్రజా సంఘాల నాయకులతో ఆస్పత్రుల సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల నారాయణ మాదిగ,జిల్లా నాయకులు ఇప్ప నాగరాజు మాదిగ, మాటూరి జయరాజ్ మాదిగ,వద్లూరి కిరణ్ మాదిగ,హస్తం రాదా, వద్దూరి మాయ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతలో ఆలయాల అభివృద్ధికి చర్యలు





**మంచిర్యాల, 13, జూన్ (ప్రజాజ్యోతి):**రాష్ట్రంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ విశ్వనాథ ఆలయం అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్డ్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల,రామగుండం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు, రాజ్ ఠాకూర్ తదితరుల తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తోందన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం రూ.2,216 కోట్లతో పలు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రూ.1,000 కోట్ల నిధులను కేటాయించినట్లు వివరించారు .గోదావరి పుష్కరాల నేపథ్యంలో రూ.3 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.1.40 కోట్ల వ్యయంతో డివిజనల్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రిని సన్మానించిన సిరికొం డ సర్పంచులు

**సిరికొండ, జూన్ 13, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో రిమ్మ గ్రామ పంచాయతీకి సా మూహిక ఇందిరమ్మ గృహప్ర వేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ, ఉ మ్మడి అదిలాబాద్ జిల్లా ఇ న్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు, నిర్మల్ జిల్లా డీసీసీ అ ధ్యక్షుడు, ఖానాపూర్ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ని సిరికొండ మండల కేంద్రంలో మండల సర్పంచ్ లు ఘ‌నంగా సన్మా నిం చారు. సర్పంచ్ ల సం ఘం మండల అధ్యక్షుడు బొ డ్డు దత్తాత్రి ఆధ్వర్యంలో మం డల సర్పంచ్ లు శాలు వాల తో సన్మానించి సత్కరించారు. అనంతరం మండలం లో ప లు సమస్య లతో కూడిన ఒక వినతి పత్రం సమర్పించారు. సిరికొండ మండల కేంద్రానికి ఇచ్చోడ నుండి కేస్లాపూర్ వ రకు డబల్ రోడ్డు మంజూరు చేయాలని, సిరికొండ లో జూ నియర్ కళాశాల ఏర్పాటు చే యాలని, మండల కేంద్రానికి 1000 ఇందిరమ్మ ఇళ్లు కేటా



యించాలని, విద్యార్థుల సౌక ర్యార్థం సిరికొండ లో పదవ త రగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని, మండల కేంద్రాని కి ఆనుకుని ఉన్నటువంటి సి రికొండ నుండి వాయిపేట్, దన్నోర, కోసుపటేల్ గూడ, సోన్ పల్లి తదితర గ్రామాల కు కూడా రోడ్డు సౌకర్యం క ల్పించాలని మంత్రి జూపల్లికి, ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ కి సిరికొండ సర్పంచుల సంఘం తరపున విన్నవించారు.

## చుక్కలు చూపించిన బైకర్ ఆర్టీసీ డ్రైవర్ తగ్గని పరిస్థితి

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి, ఓ సామాన్య బైకర్ సాహసానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాంగ్ రూట్‌లో బస్సును నడిపిన డ్రైవర్‌కు ఆ బైకర్ అడ్డుగా నిలిచి, చివరికి బస్సును వెనక్కి తిప్పేలా చేసి హీరోగా నిలిచాడు.వివరాల్లోకి వెళితే.. నగరంలోని రద్దీ ప్రాంతంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ ట్రాఫిక్‌కు ఎదురుగా, రాంగ్ రూట్‌లో వేగంగా బస్సును నడుపుకుంటూ వచ్చాడు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ యువకుడు ఇది గమనించి ఏమాత్రం భయపడలేదు. తన బైక్‌ను ఆ బస్సుకు సరిగ్గా ఎదురుగా ఆపేశాడు. బస్సు వేగానికి ఇతరులు పక్కకు తప్పుకున్నా, అతను మాత్రం వెనకడుగు వేయలేదు.దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ బస్సును కుడివైపునకు తిప్పి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. కానీ, ఆ బైకర్ కూడా పట్టువదలకుండా బస్సు వెళ్లే మార్గానికి మళ్లీ తన బైక్‌ను అడ్డంగా పెట్టాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బైకర్ చర్యను చూసి రోడ్డుపై ఉన్న ఇతర వాహనదారులు కూడా అతనికి మద్దతుగా నిలిచారు.చుట్టూ జనం చేరడం, బైకర్ ఏమాత్రం తగ్గకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్‌కు పరిస్థితి అర్థమైంది. చేసేదేమీ లేక, బస్సును నెమ్మదిగా వెనక్కి తిప్పక తప్పలేదు. ఈ నడిరోడ్డు హైడ్రామాను అక్కడున్న వారు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు బైకర్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## బంజారాహిల్స్‌లో దౌర్జన్యం.. ట్రాఫిక్ పోలీసుపై చేయి చేసుకున్న అధికారులు!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో విధి నిర్వహణలో ఉన్న ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఇద్దరు జీహెచ్ఎంసీ అధికారులు దాడికి పాల్పడటం తీవ్ర సంచలనం సృష్టించింది. నిబంధనలకు విరుద్ధంగా వెళుతున్న వాహనాన్ని అడ్డుకోవడంతో, వారు తనపై భౌతిక దాడికి దిగారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.జూన్ 11, గురువారం నాడు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లూసిడ్ బైలేన్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇ. శ్రీశైలం విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ రహదారిపై నాలుగు చక్రాల వాహనాల ప్రవేశం నిషిద్ధం. అయితే, ఆ సమయంలో అటుగా వచ్చిన ఒక గ్రీన్ కలర్ క్రెటా కారును శ్రీశైలం నిలిపివేశారు. దీంతో కారులో ఉన్న జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ సహాయకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు.కారు డ్రైవర్ తనను దుర్భాషలాడటమే కాకుండా, ఉద్యోగం నుంచి తొలగిస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు శ్రీశైలం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించగా, తనపై చేయి చేసుకుని కాలితో తన్నారని ఆరోపించారు. అనంతరం వారు బారికేడ్లను తొలగించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనను శ్రీశైలం తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించగా, సదరు వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడం, దాడి చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం మరియు బెదిరింపులకు పాల్పడటం వంటి అభియోగాలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులైన ఇద్దరు అధికారులను విచారణకు పిలిపించామని,

# ఎస్ ఐ ఆర్ తో ప్రమాదంలో పడ్డ ప్రతిపక్షాల ఓట్లు



**ఓట్లు గల్లంతు కాకుండా బి ఎల్ ఎ 2 లు అప్రమత్తంగా ఉండాలి**

**టి పిసిసి కోఆర్డినేటర్ నరేష్ రాథోడ్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి)** ఎస్ ఐ ఆర్ తో కేంద్రంలోని బీ జేపీ ప్రభుత్వ తీరుతో విపక్ష పార్టీల ఓట్లు ప్రమాదంలో ప డ్డాయని, భారీగా ఓట్ల చోరీ జ రుగుతోందని టీపీసీసీ కో ఆర్డి నేటర్ నరేష్ రాథోడ్ అన్నారు. శనివారం ఆయన తన సహ చర కోర్డినేటర్లు రాఘువేంద్ర రె డ్డి, మోహన్ కుమార్ లతో క లిసి ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆ ఫీస్ లో నిర్వహించిన బీఎల్ ఏ-2 శిక్షణా సదస్సు కు హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ తో బీజేపీ ఈ సీ ఐ ని అ డ్డుపెట్టుకుని ఒక పథకం ప్ర కారం వాటి వ్యతిరేక ఓట్లు తొ లగిస్తుందన్నారు. ఈసీఐ ని యామక ప్రక్రియలో 2023 లో కేంద్రం చేసిన కొత్త చట్టం ప్రకా రం త్రిసభ్య కమిటీ లో ప్రధాన మంత్రి, లోకసభ ప్రతిపక్షనేత తో పాటు మూడో వ్యక్తిగా ఉ న్న సీజేఐ ను తొలగించి ప్రధా ని నామినేట్ చేయబడిన కేం ద్రమంత్రిని ఆస్థానంలో భర్తీ చేయడంతో ఈసీఐ పారదర్శ కత పై ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయన్నారు. అం దుకే మన జాగ్రత్తలో మన ముండాలని, మన ఓటును కోల్పోకుండా మ్యాపింగ్ చేసు కోవాలన్నారు. పార్టీ పటిష్టత లో, పార్టీ ఓట్లు గల్లంతు కా కుండా కాపాడటంలో బీఎల్ ఏ -2 ల పాత్ర చాలా కీలకమ న్నారు. అసెంబ్లీ నియోజక వ ర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి , సభా అధ్యక్షురా లు కంది మౌనా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కేంద్రం కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ బీ జేపీ వ్యతిరేక ఓట్లు తొలగి స్తోందని విమర్శించారు. పశ్చి మ బెంగాల్ లో 91 లక్షల ఓ ట్లు , తమిళనాడులో 74 లక్ష ల ఓట్లు తొలగించిందన్నారు. ఆయా రాష్ట్రాలలో ముఖ్య మంత్రులు మమతా బెనర్జీ , స్టాలిన్ ఓడిపోవడానికి ఈ ఓ ట్లు తొలగింపే కారణమన్నా రు. మనమంతా కలిసి కట్టు గా ఈ ఓట్ల చోరీని అడ్డుకోవా లన్నారు. ఎన్నికలేవైనా కాంగ్రె స్ పార్టీ ని గెలిపించేందుకు కృ షి చే యాలని పిలుపు నిచ్చా రు. రాహుల్ గాంధీని ప్రధాని గా రేవంత్ రెడ్డి మరో మారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేం దుకు అందరం కలిసి పని చే ద్దామన్నారు. బీఎల్ ఏ-2 లు జాగ్రత్త వహించి ఓట్ డబల్ లిస్ట్ కాకుండా ఉన్న ఓటు పో కుండా చూడాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అను కూల ఓట్లు తొలగించేలా బీజే పీ కుట్రను సమర్ధ వంతంగా అడ్డుకోవాలన్నారు. 2002 ను ప్రామాణికంగా చేసుకుని నిర్వ హిస్తున్న ఎస్ ఐఆర్ లో ఓటు ను మ్యాపింగ్ చేసుకుని కాపా డుకోవాలన్నారు. ముఖ్యంగా మైనార్టీలు, మహిళల ఓట్ల తొ లగింపు పై బీజేపీ కన్నేసిందని జాగ్రత్త వహించాలన్నారు. మన ఓటు చోరీ కాకుండా కా పాడుకోవడం మన బాధ్యత అన్నారు. ఆదిలాబాద్ నియో జవర్గంలో ఇంకా 91వేల ఓట్లు మ్యాపింగ్ కాలేదన్నారు. అం దులో 42వేల ఓట్లు ప్రశ్నార్ధ కంగా ఉన్నాయన్నారు. మం డల జిల్లా కార్యవర్గ పదవుల్లో ఉన్నవారు సరిగా పని చేయక పోతే తొలగించే చర్యలు తీసు కుంటామన్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయమని, ఒక్క ఓటు కూడా పోకుండా జాగ్రత్త పడాలన్నారు. ఇందు కు బీఎల్ఏ-2లు చాలా ము ఖ్యపాత్ర వహించాలన్నారు. ప్రతీ పది బూత్ లకు ఒక సూ పర్ వైజర్ నియామకం చేపడ తామని, ఎస్ఐఆర్ పై అవగా హన ఉండి ఔత్సాహికులైన నాయకులు కార్యకర్తలు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మా ట్లాడుతూ పార్టీ బలంగా ఉం డాలంటే మనమందరం కలిసి కట్టుగా పని చేయాలని సూ చించారు. ప్రజాస్వామ్యంలో ఓట్ చాలా కీలకమని అది పోకుండా జాగ్రత్త వహించాల న్నారు. ప్రతీ ఒక్కరు మ్యాపిం గ్ చేయించుకోవాలని సూచిం చారు. మహిళల కోసం ప్రభు త్వం అమలు చేస్తున్న పథకా లన్నింటిని ప్రజలకు తెలియ చెప్పేలా కృషి చేయాలన్నారు. మరోమారు అధికారంలోకి రా వాలంటే శ్రేణులంతా కష్ట పడి పని చేయాలని పిలుపునిచ్చా రు. అనంతరం కోఆర్డినేటర్లు ఎస్ ఐ ఆర్ పై భారీ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించి శిక్షణ అందించారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ నియో జకవర్గ కోఆర్డినేటర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి , మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గి మ్మ సంతోష్ , నాయకులు సాజిద్ ఖాన్,అల్లూరి సంజీవ రెడ్డి, ఖిజర్ పాషా, శాంతన్ రావు ,సుధాకర్ గౌడ్, దీపక్ రావు, కొండ గంగాధర్, పర మేశ్వర్, బొల్లారం బాబన్న, పట్టణ కౌన్సిలర్లు , డీసీసీ కా ర్యదర్శులు ,మండల అధ్యక్ష కార్యదర్శులు , బీఎల్ఏలు నా యకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ప్రకృతి పరిరక్షణే లక్ష్యంగా జేఎన్‌టీయూహెచ్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు

**హైదరాబాద్ :** జేఎన్‌టీయూహెచ్: ప్రధాన మంత్రి సూచనల మేరకు ప్రకృతి పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా ఖ్షత్రఆ స్కాలర్ చల్ల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎల్.సైదా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.

## వర్షంలోనూ ప్రజాసేవలో సైబరాబాద్ పోలీసులు

**సైబరాబాద్ :** కమిషనరేట్ పరిధిలో ఈరోజు కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్లపై ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు చేపడుతున్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ సిబ్బంది ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలుస్తున్నారు.వర్షపు నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా సూచనలు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు అన్ని పోలీసు యంత్రాంగాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయి.